## వైద్యం కోసం వెళ్లిన మహిళపై
# డాక్టర్ అసభ్య ప్రవర్తన




2

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 16, మార్చి 2026 పేజీలు:4

## గ్రామ పరిశుభ్రత
# బాధ్యత



- వనపర్తి డిసిసి చీఫ్ శివసేనరెడ్డి



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీమ్) ఆధ్వర్యంలో చేపట్టిన శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని రోడ్డు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ.. పల్లెలు ప్రగతి బాటలో నడిచినప్పుడే రాష్ట్ర ప్రగతి పథంలో ముందుంటుంది అన్నారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వేసవికాలంలో ప్రతి నీటి చుక్కను సక్రమంగా వినియోగించుకోవాలని, నీటిని వృధా చేయొద్దని సూచించారు. రోడ్డు, పాఠశాలల్లో, దేవాలయాల్లో, వార్డులలో ఉన్న కాలనీలను పరిశుభ్రత చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులను, బృందాన్ని అభినందించారు. నేషనల్ సర్వీస్ స్కీమ్ బృందం వారు లోగో తో కూడిన టీ షర్ట్స్ కావాలని ప్రతిపాదించగా వెంటనే స్పందించి 70 టీషర్ట్స్ ఇప్పిస్తారని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి, లబ్ధిదారులైన మిగతా 2లో..



## ముస్లిం సంక్షేమం కాంగ్రెస్‌తోనే
# సాధ్యం..

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-మార్చి 15:

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కేంద్రానికి చెందిన జమా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని, టిపిసిసి ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, బొకేలు అందించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమాన్ని గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని తెలుపుతూ మైనార్టీల సంక్షేమం కొరకు కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొంటూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింల అభివృద్ధి కోసం విద్యా, వైద్య, ఉద్యోగ రంగాలలో 4శాతం రిజర్వేషనను కల్పించి ముస్లింల పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవడానికి కృషి చేయడం జరిగిందని, సబ్బండ వర్గాల సంక్షేమం కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అలీమ్, ఉపాధ్యక్షులు మహమ్మద్ మిగతా 2లో..





# గ్రామ పరిశుభ్రత మనందరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

ఎద్దుల బాలకృష్ణ శిరీషలకు పట్టు వస్త్రాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం వాళ్ల కలను నెరవేరుస్తుందని , రాష్ట్రంలో ఏ ఒక్కరికి ఇల్లు లేని నిరుపేదగా ఉండొద్దన్న ఉద్దేశంతో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజాపాలన ప్రభుత్వం నిరుపేదల కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లారెడ్డి, సర్పంచ్ పుష్పలత శివకుమార్, ఉపసర్పంచ్ పోల్లికమ్మ, మాజీ సర్పంచ్ కొండన్న, సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉండాల రాములు, రొయ్యల శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 22 నుంచి యాసంగి రైతు భరోసా

**హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 15:** రైతులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న యాసంగి 'రైతు భరోసా' పై రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు భరోసా కింద అందించే పెట్టుబడి సాయాన్ని ఈ నెల 22వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించింది. రైతు భరోసా కింద మూడు విడతల్లో మొత్తం రూ.9వేల కోట్ల నగదు బదిలీ చేయాలని నిర్ణయించింది. ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో చర్చించిన అనంతరం రైతు భరోసా నగదు బదిలీ షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట లో నిర్మించిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ఈ నెల 22న సీఎం రేవంత్ ప్రారంభిస్తున్నారు.

# ముస్లింల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

మౌలానా పాషా,మహ్మద్ షబ్బీర్ అలీ,ప్రధాన కార్యదర్శి మహ్మద్ అమీర్, కోశాధికారి మహమ్మద్ గౌస్ మైనోద్దీన్, సహాయ కార్యదర్శులు మమ్మద్ యాకుబ్ పాషా, ఎస్డీ చాంద్ పాషా, మున్సిపల్ మాజీ కో-ఆప్షన్ మెంబర్ మహమ్మద్ జలీల్, కమిటీ సభ్యులు మహమ్మద్ సలాం పాషా, మహమ్మద్ అమీనుల్ ఇస్లాం, ముస్లిం మత పెద్దలు మహమ్మద్ నదీమ్, మహమ్మద్ అఫ్జల్, మహమ్మద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.




# నేటి నుంచి అసెంబ్లీ

- గవర్నర్ ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- గవర్నర్, సీఎం చేతుల మీదుగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ
- తర్వాత బీఏసీ భేటీ.. 20న భట్టి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం
- 6 గ్యారెంటీలకు చట్టబద్ధతపై ప్రైవేటు మెంబర్ బిల్లు: కేటీఆర్
- మూసీ అభివృద్ధిపై చర్చ పెడతామన్న సీఎం.. డ్రగ్స్ కట్టడి అంశమూ చర్చకు వచ్చే అవకాశం
- నేడు సీఎల్పీ సమావేశం

**హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 15:** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11.45 గంటలకు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగిస్తారు. ప్రసంగానికి ముందు.. అసెంబ్లీ ఆవరణలో గాంధీ విగ్రహం పక్కన ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని గవర్నర్ శుక్లా ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత సభ మంగళవారానికి వాయిదా పడనుంది. ఆ తర్వాత స్పీకర్ ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన శాసనసభ బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బీఏసీ) భేటీ అవుతుంది. బడ్జెట్ సమావేశాలకు సంబంధించిన అజెండా ఈ సమావేశంలో ఖరారు కానుంది. మంగళ, బుధ వారాల్లో.. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైన చర్చ, సమాధానం ఉంటాయి. 19న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని విరామం ఇవ్వనున్నారు. ఆ తర్వాత రోజు.. అంటే 20న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టే ఆస్కారం ఉంది. అయితే రంజాన్ పండుగ ఏరోజు వస్తుందన్నదానిపై ఇది ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. ఈ నెల 31లోపు బడ్జెట్‌పైన, శాఖల పద్దులపైన చర్చలను పూర్తి చేసి ద్రవ్య వినిమయ బిల్లునూ ప్రభుత్వం ఆమోదించుకోనుంది. ఆ తర్వాత సమావేశాలను కొనసాగించాలా లేక ముగించాలా అన్నది బీఏసీ భేటీలో నిర్ణయించనున్నారు. కాగా.. ఈ బడ్జెట్ సమావేశాలకు మరో ప్రత్యేకత ఉంది. అదేంటంటే.. శాసనమండలి బడ్జెట్ సమావేశాలు పునరుద్ధరించిన శాసనమండలి హాల్లో జరగనున్నాయి. ఇటీవలే ఈ హాల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించిన సంగతి తెలిసిందే. కాగా.. బడ్జెట్ సమావేశాలకు గవర్నర్ శుక్లాను రాష్ట్రప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం భట్టి ఆహ్వానించారు.

### వాడీవేడిగా సమావేశాలు

పలు అంశాలపై చర్చకు అధికార, ప్రతిపక్షాలు అస్త్ర, శస్త్రాలతో సిద్ధమవుతున్న నేపథ్యంలో బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా జరగనున్నాయి. ముఖ్యం గా ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధతపైన ప్రైవేటు మెంబర్ బిల్లు పెడతామంటూ ఇటీవల బీఆర్‌ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై సభలో ప్రభుత్వాన్ని నిలదీయాలని బీజేఎల్పీ భేటీ కూడా నిర్ణయించింది.





## వైద్యం కోసం వెళ్లిన మహిళపై డాక్టర్ అసభ్య ప్రవర్తన

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-మార్చి 15:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో జ్వరం చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లిన యువతితో డాక్టర్ అసభ్యంగా ప్రవర్తించిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన 21 ఏళ్ల యువతి జ్వరంతో బాధపడుతూ స్థానిక డాక్టర్ కిరణ్ కుమార్ ఆసుపత్రికి వెళ్లింది. అక్కడ డాక్టర్ ముందుగా ఇంజక్షన్ ఇచ్చిన అనంతరం యువతితో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చాయి. "నువ్వు అందంగా ఉన్నావు" అంటూ అనుచితంగా ముట్టుకున్నాడని యువతి కుటుంబ సభ్యులు తెలిపారు. అసౌకర్యంగా అనిపించిన యువతి వెంటనే తన తల్లికి వాట్సాప్ ద్వారా సమాచారం అందించింది. దీంతో తల్లిదండ్రులు ఆసుపత్రికి చేరుకుని యువతిని అక్కడి నుంచి తీసుకెళ్లి మరో ఆసుపత్రిలో చికిత్స అందించారు. తరువాత ఉదయం బాధితుల తల్లిదండ్రులు ఆసుపత్రికి వచ్చి, మహిళా రోగులతో ఈ విధంగా ప్రవర్తించడం సరికాదని డాక్టర్‌ను ప్రశ్నించారు. ఈ సందర్భంగా వాగ్వాదం చోటుచేసుకుని, ఆగ్రహించిన కుటుంబ సభ్యులు డాక్టర్‌పై దాడి చేసినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని డాక్టర్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలి

**హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 15:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆర్భాటంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ సర్కారు వైఫల్యంపై చర్చకు పట్టుబట్టాలని బీజేఎల్పీ సమావేశం నిర్ణయించింది. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేయనున్నది. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల ఇళ్ల కూల్చివేతపైనా చర్చించాలని కోరాలని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగిన బీజేఎల్పీ సమావేశం అభిప్రాయపడింది. సమావేశానికి హాజరైన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మండలిలో బీజేపీ నేత ఎ.వి.ఎన్.రెడ్డి, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.

# డ్రగ్స్ టెస్ట్ పై మహేష్ గౌడ్ సవాల్ కు సై అన్న కేటీఆర్ ...

హైదరాబాద్, ఫోకస్ న్యూస్

మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ కేసు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ కేసుపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆయన బృందం సమాధానం చెప్పాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.

మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజం కోసమే 'ఈగల్' బృందం దాడులు చేస్తోందని, ఇందులో ఎలాంటి రాజకీయం లేదని స్పష్టం చేశారు. "కేటీఆర్, ఆయన అనుచరులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు అనుమానాలు ఉన్నాయి. అవసరమైతే డ్రగ్స్ పరీక్షలకు కేటీఆర్ సిద్ధం కావాలి. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరం పరీక్షలు చేయించుకుందాం" అని ఆయన సవాల్ విసిరారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం కృషి చేస్తున్నారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోయిందని ఆరోపించారు.

**డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం... కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్**

బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన



డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. "ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్‌ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌పై శనివారం రాత్రి ఈగిల్ బృందం దాడి చేయగా, టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పట్టుబడిన వారిని ఈగిల్ బృందం మొయినాబాద్ పోలీసులకు అప్పగించింది.



## రాజంపేట వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

నేటి ఫోకస్ న్యూస్ ; బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 15

సదాశివపేట మండలంలోని ఆత్మకూరు గ్రామంలో నిర్వహించిన రాజంపేట వారి వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని నూతన వధూవరులు ఐన అన్నపూర్ణ నర్సింలను ఆశీర్వదించి వారికి వివాహ హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వారి బంధుమిత్రులు మరియు పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## రూ.1.50 కోట్ల చోరీని పట్టించిన గుమాస్తా పెళ్లి!

పెడన, ఫోకస్ న్యూస్



కృష్ణా జిల్లా పెడనలోని ఓ ప్రముఖ నగల దుకాణంలో పనిచేసే గుమస్తా భారీ మోసానికి పాల్పడ్డాడు. యజమానుల నమ్మకాన్ని అవకాశంగా తీసుకుని సుమారు రూ.1.50 కోట్ల విలువైన బంగారం, వెండి ఆభరణాలను మాయం చేశాడు. ఇటీవల అతను చేసుకున్న ఘనమైన వివాహమే ఈ బాగోతాన్ని బయటపెట్టడం గమనార్హం. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

వివరాల్లోకి వెళితే.. పెడనకు చెందిన ఓ యువకుడు స్థానిక నగల దుకాణంలో ప్రధాన గుమస్తాగా పనిచేస్తున్నాడు. దుకాణ యజమానులు మరోచోట నివసిస్తుండటంతో, ఇదే అదనుగా కొంతకాలంగా దుకాణంలోని ఆభరణాలను పక్కదారి పట్టిస్తున్నాడు. సుమారు నెల రోజుల క్రితం ఆ యువకుడి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. తన స్థాయికి మించి అతడు ఖర్చు చేయడాన్ని గమనించిన యజమానులకు అనుమానం కలిగింది.

వెంటనే వారు దుకాణానికి వచ్చి స్టాక్ లెక్కలు సరిచూసుకోగా, భారీగా తేడా ఉన్నట్లు గుర్తించారు. గుమస్తాను నిలదీయడంతో అసలు విషయం బయటపడింది. యజమానులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, కేసు ఇంకా నమోదు కాలేదని, పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో యజమానులు యువకుడి ఇంటి నుంచి కొన్ని వెండి వస్తువులను, లక్షల్లో నగదును స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

## రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్..

### ఇక సూపర్‌ఫాస్ట్ వేగంతో టికెట్ బుకింగ్!

హైదరాబాద్, ఫోకస్ న్యూస్

భారతీయ రైల్వే ప్రయాణికులకు శుభవార్త. సుమారు 40 ఏళ్లుగా వినియోగంలో ఉన్న పాత టికెట్ రిజర్వేషన్ సాఫ్ట్‌వేర్‌కు రైల్వే శాఖ వీడ్కోలు పలకనుంది. దాని స్థానంలో అత్యంత వేగవంతమైన, ఆధునిక టెక్నాలజీతో కూడిన కొత్త ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ (్రా=ా)ను అందుబాటులోకి తేనుంది. ఈ కొత్త వ్యవస్థ ఏప్రిల్ నుంచి జూన్ మధ్య కాలంలో దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది.

ప్రస్తుతం ఉన్న సిస్టమ్ తరచూ నెమ్మదిగా పనిచేయడం, తత్కాల్ బుకింగ్ సమయంలో క్రాష్ అవ్వడం వంటి సమస్యలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో "పీఆర్‌ఎస్ ఆధునికీకరణ ఫేజ్ 2" పేరుతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. రైల్వే మంత్రిత్వ శాఖ కింద పనిచేసే సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (జ=×ూ) ఈ కొత్త వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. ప్రస్తుతం ఈ సిస్టమ్ టెస్టింగ్ దశలో ఉందని, ఏప్రిల్-జూన్ మధ్యలో లైవ్‌లోకి వస్తుందని క్రిస్ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

కొత్త సిస్టమ్ ద్వారా టికెట్ బుకింగ్ సామర్థ్యం భారీగా పెరగనుంది. ప్రస్తుతం నిమిషానికి 25,000 టికెట్లు మాత్రమే బుక్ చేయగలుగుతుండగా, కొత్త వ్యవస్థతో నిమిషానికి లక్షకు పైగా టికెట్లు బుక్ చేయవచ్చు. అలాగే, టికెట్ ఎంక్వైరీల సామర్థ్యం కూడా నిమిషానికి 4 లక్షల నుంచి 40 లక్షలకు (పది రెట్లు) పెరగనుంది.

ఈ ఆధునికీకరణ కోసం సుమారు రూ.1,000 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇందులో భాగంగా సైబర్ దాడులు, బాట్‌ల నుంచి రక్షణ కల్పించేందుకు రూ.600 కోట్లతో ఇండియన్ రైల్వేస్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (×=-ూజ)ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ మార్పులతో ప్రయాణికులకు టికెట్ బుకింగ్ అనుభవం మరింత వేగంగా, సులభంగా, సురక్షితంగా మారుతుందని అధికారులు భావిస్తున్నారు.

## సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో 3 గ్గురు డాక్టర్లు 3 గ్గురు సిస్టర్ల సస్పెండ్

**సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో 3 గ్గురు డాక్టర్లు 3 గ్గురు సిస్టర్ల సస్పెండ్**

**6 గురు డాక్టర్లలో ముగ్గురు డుమ్మా ...ముగ్గరు సిస్టర్లు కూడా**

**ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్..విధులకు గైరాజర్ అయిన 50 మంది సిబ్బంది**

**కలెక్టర్ తీవ్ర ఆగ్రహం ... వెంటనే సస్పెన్షన్ ఉత్తర్వులు ...**



సూర్యాపేట, ఫోకస్ న్యూస్

జిల్లా కేంద్రమైన సూర్యాపేటలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ హాస్పటల్ ను ఆకస్మికంగా తనిఖీచేశారు ...కలెక్టర్ వెళ్లిన సమయంలో మొత్తం 50 మంది సిబ్బంది తమ విధుల్లో లేకపోవడం గుర్తించిన కలెక్టర్ సంబంధిత డాక్టర్లను ప్రశ్నించారు ..అందులో 44 మంది వివిధ విధుల్లో ఉన్నారని తెలపగా సంతృప్తి చెందిన కలెక్టర్ మిగతా ఆరుగురు పై చర్యలు ఆదేశాలు జారీచేశారు ..

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్...డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం..సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండకపోవడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

తనిఖీ సమయంలో బయోమెట్రిక్ హాజరును పరిశీలించగా, మొత్తం 50 మంది బోధనా సిబ్బంది మరియు ఇతర సిబ్బంది విధులకు గైర్హాజరైనట్లు కలెక్టర్ గుర్తించారు. దీనిపై తక్షణమే స్పందించిన కలెక్టర్, సంబంధిత విభాగాల అధిపతుల నుండి వివరణ కోరారు. అందులో 44 మంది సిబ్బందికి సంబంధించి హెచ్‌ఓడిలు సహేతుకమైన కారణాలను తెలియజేశారు... మిగిలిన 6 మందిలో (3)డాక్టర్లు (3) సిస్టర్లు గైర్హాజరీపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ వారిని సస్పెండ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది ఖచ్చితంగా బయోమెట్రిక్ హాజరు పాటించాలని ఆదేశించారు.. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆసుపత్రిలో సేవలను మరింత ఉన్నత స్థితిలో తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసుకోవాలని, అత్యవసర విభాగంలో సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. .

# ఎదిగిన విద్యార్థులను చూస్తే గర్వంగా ఉంది

## -విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గంగసాని శ్రీనివాసరెడ్డి



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ఎదిగిన విద్యార్థులను చూస్తే తనకు ఎంతో గర్వంగా ఉందని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గంగసాని శ్రీనివాసరెడ్డి (దేవదాసు) అన్నారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద ఉన్నత పాఠశాలలో 2005–2006 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల వ్యవస్థాపకులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గంగసాని శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో జరిగిన విద్యార్థులు మెజారిటీగా ఉన్నత స్థానంలో ఉండడం చూస్తే ఎంతో గర్వంగా ఉందన్నారు. సాఫ్ట్వేర్ రంగంలోనూ, రెవెన్యూ డిపార్ట్మెంట్ లోను, శాఖలో, పంచాయితీ రాజ్ శాఖ, విద్యారంగం తో పాటు ఇతర రంగాలలో సమున్నత స్థానాలలో ఉండడం గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులలో క్రమశిక్షణ, వారి బంగారు భవిష్యత్తు కోసం ఇతర ఉపాధ్యాయులు ఎప్పుడైనా కోపగించుకున్న ఇబ్బంది కలిగించిన వారికి బాధ కలిగి ఉన్నప్పటికీ నేడు వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన విషయం చెప్పనలవి కాదని కొనియాడారు. పూర్వ విద్యార్థుల్లో సాఫ్ట్వేర్ రంగంలో స్థిరపడిన నీరజ్ కుమార్ శ్రవణ్ కళ్యాణి అనూష రవి అరుణ్ యాదవ్ లక్ష్మణ్ నాయక్ తదితర విద్యార్థులు హాజరైనట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు బాలస్వామి కొండన్న చంద్రశేఖర్ రెడ్డి నిరంజన్ యాదవ్ నరసింహ వెంకట్ రాములు సురేష్ ప్రేమ్ సాగర్ జహంగీర్ భాష రాజేందర్ రెడ్డి గీత సుధారాణి అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 15

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం గుర్తురు గ్రామానికి చెందిన గుడివాడ సోమయ్య అకస్మాత్తుగా మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేసి, ఆర్థిక సహాయాన్ని అందజేసిన స్నేహితులు,వారు సంయుక్తంగా మాట్లాడుతూ మిత్రుని యొక్కఅన్న గుడివాడ సోమయ్య మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద సమయంలోనైనా తోడుంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో గుడివాడ శివకుమార్, పిల్లి నాగరాజు వడ్లకొండ రాంబాబు, పెంట సుధాకర్, , పెందోట కిషన్ రావు, వడ్లకొండ యకాబ్రం, మెరుగు రాజేష్ గౌడ్, తోకల కృష్ణమూర్తి, సింగరం మధు, గుద్దేటి యాకన్న, కూరపాటి పూర్ణచందర్ పాల్గొన్నారు

# నయాబ్ వెంచర్ అధినేత డాక్టర్ వాజిద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 15



నయాబ్ వెంచర్ అధినేత డాక్టర్ వాజిద్ ఆధ్వర్యంలో సదాశివపేట పరిధిలోని మజీద్ అన్వర్ సాహ నయాబ్ కాలనీలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ శ్రీనివాస్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాజిద్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అతి పవిత్రమైనదని, అంతేగాక హిందూ ముస్లింలు బాహి బాహీగా కలిసి ఉండాలని ఉద్దేశంతోనే ఈ ఇఫ్తార్ విందులు ఒకరికొకరు ఇచ్చుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరి పైన అల్లా ఆశీస్సులు ఉండాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్, అంజిరెడ్డి, నాగరాజ్, మంగలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టుకు చేరుకున్న పాదయాత్ర



## అంజన్న అందరిని చల్లగా చూడాలి బిఆర్ఎస్ నాయకులు నాగులవిజయ్ కుమార్

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 15

సదాశివపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో నెలకొన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవ అనంతరం బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మిత్రులు, భక్త బృందంతో కలిసి కోరిన కోరికలు తీర్చే కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి పాదయాత్రగా బయలుదేరారు. ఆరు రోజులు 220 కిలోమీటర్లు సాగిన పాదయాత్ర ఆదివారం నాడు జగిత్యాల జిల్లా కొండగట్టుకు చేరుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే కొండగట్టు అంజన్న స్వామి ప్రజలందరిని చల్లగా చూడాలని కోరినట్టు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా మిత్రులతో కొండగట్టుకు పాదయాత్రగా వస్తున్నన్నారు. ఈ కార్యక్రమంలో పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు గురుగుల నాగరాజ్ , కార్యదర్శి మంబిగారి ఆంజనేయులు, చిల్వరి అంబదాస్ , దూరోజీ నాగరాజ్ మంబిగారి రమేష్ , అల్లం శ్రీనివాస్, నీరుడి శ్రీనివాస్, గోపి, చందు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీరాం రాధాబాయి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 15

సదాశివపేట పట్టణంలో 12 వ వార్డుకు చెందిన క్రీ. శే.శ్రీరాం రాధాబాయి దశదినకర్మ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని వారి చిత్రపటానికి పూలువేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా పులిమామిడి ఆభగవంతుణ్ణి ప్రార్థించి పులిమామిడి రాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరణించిన రాధాబాయి 100 సంవత్సరాలు జీవించారని, అప్పటి మనుషులు గట్టివారని ఇట్టి సందర్భంగా గుర్తు చేశారు.తదుపరి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఏ సమయంలో నైనా తాము వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో కొంతసేపు మాట్లాడి వారికి మనోధైర్యాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు శ్రీరాం నాగేందర్ శారద, అశోక్ కుమార్ పద్మజ, శ్రీనివాస్ రాధిక, ఆరెట్ల పంచాక్షరి మంజుల, హరికిషన్ జ్యోతి, మనువడు ఈశ్వర్ ప్రసన్న లక్ష్మి, మరియు వారి బంధువులు, కుల భాంధవులు చిల్వేరి వెంకటేశం, గడీల గణేశం, గోపాల్, మరియు స్నేహితులు పాల్గొన్నారు.